

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 12 | ఆగస్టు | 2025 | పేజీలు : 19




# సంక్షేమ సర్కారు

**ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమ పథకాలు అమలు**

**రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**

కాటారం, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య ...

ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే ఆలోచన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందని ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. కాటారం సబ్ డివిజన్ లోని 101 దుకాణాల ద్వారా మిగతా 2లో..

# ఫ్యాక్టరీకి భూమిపూజ

**దేశానికే పామ్ ఆయిల్ సరఫరా చేసే శక్తి తెలంగాణ రైతాంగానికి ఉంది**

**రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు**

**కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు**

**వ్యవసాయ సాగుకు జిల్లా అనుకూలం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ**

**వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం: మంత్రి సీతక్క**



ములుగు, సూర్యా ప్రతినిధి ఆగస్టు 11 మేజర్ న్యూస్.....

పామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ములుగు మిగతా 2లో..

# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుంది**

6 లో

**క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, హౌసింగ్ ఎండీ వి.సి గౌతమ్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి**



రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్టును

# ఖండించిన మంత్రి సీతక్క

**బీజేపీపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క**

**రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా?... ప్రశ్నించిన సీతక్క**



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 11 (మేజర్ న్యూస్): జై శ్రీరాం నినాదాలిస్తూ ప్రజా తీర్పును మార్చి పదవులు పొందడమా అని కేంద్ర ప్రభుత్వంపై మంత్రి సీతక్క తీవ్ర ఆరోపణ చేశారు. కాంగ్రెస్ నేతల అరెస్టుల నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. బీజేపీ వారు నిజంగా రామ భక్తులైతే... ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్ల లిస్టును బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా తీర్పును దొంగిలించి బీజేపీ దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఆధారాలతో సహా తమ నేతలు బయటపెడితే బీజేపీ తట్టుకోలేక పోతుందని, అణిచి వేతలను ఆయుధంగా ఎంచుకుని మిగతా 2లో..

# గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ ను మరింత విస్తరించాలి

**లోక్ సభలో కేంద్ర మంత్రిని కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

4 లో



# ఫ్యాక్టరీకి భూమిపూజ



మొదటి పేజీ తరువాయి..

మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశం మొత్తానికే పామ్ ఆయిల్ సరఫరా చేసే శక్తి తెలంగాణా రైతులకు ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్





మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి



ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ



రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధారెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్టును ఖండించిన మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి..

అరెటస్టులు చేస్తుందని ఎద్దేవా చేశారు. హర్యానా, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని తెలిపారు. ప్రజా తీర్పు అదే విధంగా ఉందని, కాని దొంగ ఓట్లతో ఫలితాలను బీజేపీ తారు మారు చేసిందని ఆరోపించారు. లక్షల సంఖ్యలో దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్దతుల్లో గెలుస్తోందని, ఎన్నికల కమిషన్ తప్పులను రాహుల్ గాంధీ నిలదీస్తుంటే వారిని అరెస్టు చేస్తున్నారని వారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటి సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకున్న బీజేపీ ఇప్పుడు ఎన్నికల కమీషన్ ను తన అధికారం కోసం వాడుకుంటోందని ఆరోపించారు. దొడ్డి దారిన దొంగ ఓట్లతో మూడుసార్లు బీజేపీ అధికారంలోకి వచ్చిందని రాహుల్ గాంధీ నిరూపించారు. అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధమని, కాని ఇప్పుడు ఆ ఆయుదాన్ని కూడా దొంగిలించి బీజేపీ ప్రజా స్వామ్యా న్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీకి యావత్ దేశం అండగా ఉందని అన్నారు. బీజేపీ దుర్మార్గ నిర్ణయాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో ఎండగడతామన్నారు. బీజేపీని గ్రామాల్లోకి రానివ్వకుండా ప్రజలే అడ్డుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సర్కారు

మొదటి పేజీ తరువాయి..

నిరుపేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో 60 వేల నాలోన 35 మంది నూతన కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా ప్రతినెల 362 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న క్రైస్తవులు ఉన్నామన్నారు. ఎంత ఆర్థిక భారమైనప్పటికీ ప్రభుత్వం భరించి ప్రజలకు ఒక పైస ఖర్చు లేకుండా రేషన్ కార్డులో ఉన్న కుటుంబాల్లోని ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాదిమందికి రేషన్ కార్డు ద్వారా స్వర్ణ బియ్యం అందించే కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏం కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సన్నబియ్యం అందించాలని ఆలోచన చేయడం జరిగిందన్నారు. కల్పిస్తున్నామని, దీని వల్ల వారికి ఆర్థిక లాభం కలుగుతోందని తెలిపారు. ప్రతి జిల్లాలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.





దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించేలా సరస్వతి పుష్కరాలు నిర్వహించామన్నారు.

### ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలి

మా నాన్న గారు శ్రీపాదరావు గారి ఆశయ సాధన కు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ ప్రాంత మహిళలకు, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో రేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలని, ప్రభుత్వం మీ సమస్య తీరుస్తుందని తెలి పారు. ప్రజా సేవలు అధికారులుప్రజల మన్ననలు పొందాలనిమంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, పి ఎస్ సి ఎస్ చైర్మన్లు ప్రశాంత్, మొండయ్య, ఉపాధి హామీ పథకం రాష్ట్ర మెంబర్ రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల లో శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల సందడి

**స్వామివారికి రుద్రాభిషేకం**

**పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**స్వామివారికి పట్టు వస్త్రాలను**

**సమర్పించిన మాజీ సర్పంచ్ దంపతులు**



గణపురం,రూరల్ ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య: శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మా దాడి సత్యలక్ష్మి, నారాయణరెడ్డి దంపతులు



స్వామి వారికి పట్టు వస్త్రాలను బహూకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.







## హాస్టల్ లో మెరుగైన వసతులు కల్పించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**


హసన్ పర్తి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: హాస్టల్ లో మెరుగైన వసతులు కల్పించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థినుల సంఖ్య ను, అక్కడ ఉన్న వసతులు, మధ్యాహ్న, భోజనం మెనూ చార్ట్, కూరగాయలు, తదితర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలను ప్రిన్సిపల్ జ్యోత్స్న ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని, నిబంధనల మేరకు మెనూ పాటించాలన్నారు. పాఠశాల మొత్తం పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. బాలికల హాస్టల్ కాబట్టి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక హాస్టల్ ఉపాధ్యాయానిలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**ఇంచార్జి కలెక్టర్**

**లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 11, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో వచ్చిన ప్రజా వినతుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవా రం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ )అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, ఆయన అన్నారు.ఈ సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన షబీరుద్దీన్ తను ఉన్నత విద్యను చదివి ఉన్నానని బయ్యారంలో మీ సేవా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండ కు చెందిన జి.పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటు తో మరణించారని తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్నానని గత 11 నెలలుగా జీతం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తీసివేసారని తనకు తన ఉద్యోగంతో పాటు జీతం ఇప్పించాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబం.దించి 84 వచ్చాయని అ ధరఖాస్తు లను ఆయా శాఖ అధికారులకు సత్వర చర్యలకై ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, వ్యవ సాయ శాఖ అధికారి విజయ నిర్మల, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారా యణ రెడ్డి, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, ఎల్.డి.ఎం. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వీరన్న, మెప్మా అధికారి విజయ కలెక్టరేట్ పలు సెక్షన్ ల సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, రాఘవరెడ్డి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ ను మరింత విస్తరించాలి

### లోక్ సభలో కేంద్ర మంత్రిని కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. సోమవారం లోక్సభలో ఎంపీ ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్లో 170 మంది యువతకు ఆన్లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ గవర్నమెంట్ ఈ-మార్కెట్ప్లేస్ తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# నులి పురుగులను నిర్మూలిద్దాం




### విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### ప్రతి ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్- డాక్టర్ సత్య శారద

### విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన కలెక్టర్,జిల్లా వైద్యాధికారి

గీసుగొండ ఆగస్ట్ 11 మేజర్ న్యూస్ (సూర్య): నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ధర్మారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు జిల్లా వైద్యాధికారి సాంబ శివరావ్ తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను వేసుకోవాలని కోరారు.పిల్లల శారీరిక,మానసిక ఎదుగుదలకు నులిపురుగులు అడ్డంకిగా ఉంటాయని, పిల్లలు చదువులో రాణించాలంటే శారీరికంగా మానసికంగా దృఢంగా ఉండాలని, ఇందుకోసం ఒకటవ సంవత్సరము నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను వేయాలని సూచించారు.




పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,తద్వారా వ్యాధులకు దూరంగా ఉంటారని,పాఠశాల పిల్లలందరికీ డి వార్మింగ్ డే కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలని,దృశ్యమాలిక ద్వారా వీడియోలు ప్రదర్శించాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు.అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది పాఠశాల పిల్లలందరికీ హ్యాండ్ వాష్ టెక్నిక్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ కొమురయ్య,స్థానిక తహసిల్దార్ రియాజుద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య,స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శౌర్య శరణ్య,డాక్టర్ అరుణ్ ,డాక్టర్ నేహా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడి టీచర్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ కు ఆల్బెండజోల్ మాత్రలు

### విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### పౌష్టికాహారం తీసుకోవాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల / కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా లో 1,13,888 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని, చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడపు లో నులిపురుగులు తగ్గిపోతాయని వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని తెలిపారు. పోషకాహార అవసరాన్ని




మెరుగుపరుస్తుదన్నారు . కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 11 ,మేజర్ న్యూస్ సూర్య:సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రీవెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా గ్రామీణ అభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల చే ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాల ను, పచ్చళ్లను, షాంపూలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజావాణి కి వచ్చే నిరుపేదలకు తగ్గట్టుగా నాణ్యమైన ఉత్పత్తులు, ధరలు ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఆర్డిఓ గోపిరామ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.







## కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన వరంగల్ ఓ-సిటీ కమిటీ సభ్యులు

హనుమకొండ, ఆగస్టు 11 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కుడా చైర్మన్ గా ఇనగాల వెంకట్రామిరెడ్డి భాద్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వరంగల్ ఓ-సిటీ కమిటీ సభ్యులు వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన తర్వాత మా కాలనికి చెందిన పలు రకాల సమస్యలను తిర్చారని, మాకు అన్ని విధాలుగా తోడ్పడినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలి

## లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దు

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారంజిల్లా లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి ని, అలాగే క్షేత్ర స్థాయి లో ఎదురయ్యే సమస్య లను ఎండీ పరిశీలించారు ముందుగా నిడిగొండ గ్రామం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు, ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైన సమస్య లు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గాలంటే, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని సూచించారు. ఇందిరమ్మ





మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని, తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు. అనంతరం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీడీఓ, హోసింగ్ ఏ ఈ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పైన, క్షేత్ర స్థాయి లో సమస్య లు ఏమైన ఉన్నాయా అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా ఇప్పటి వరకు 4560 ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని, 1999 బెస్మెంట్ లెవల్, 274 రూఫ్ లెవల్, 166 స్లాబ్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణం అయినట్టు తెలిపారు.ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సందర్శన చేస్తూ ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయం లో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం ఎండీ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు తహసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయము చేసుకుంటూ ఉచితంగా ఇసుక టోకెన్ లు అందిస్తు పురోగతి ని సమీక్షించాలన్నారు కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణిత ధరలకే అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు మేస్త్రీలు కూడా నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకునేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. లబ్ధిదారుల ఆధార్ నెంబర్ కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు సిబ్బంది కొరత సమస్య ను ఎండీ దృష్టి కి తీసుకెళ్లగా ప్రతీ 500 ఇళ్ళకి ఒక ఏ ఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు. కలెక్టరెట్ కి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశం లో ఉన్న ఫోటో గ్యాలరీ ని సందర్శించి జిల్లా కి సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటో ల రూపంలో చక్కగా ఆరెంజ్ చేశారని. అభినందించారు సమావేశం లో హోసింగ్ పీడీ మాతృ నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఏ. ఈ లు పాల్గొన్నారు.



## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

# త్వరగా పూర్తి చేసుకోవాలి

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ వి. పి. గౌతమ్**

**31 వ డివిజన్ లో గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎండి**



హనుమకొండ సూర్య ప్రతినిధి , ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 175 అర్జీలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 175 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి.గణేష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుంది**

హసన్పర్తి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ (సూర్య): పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను క్షేత్రస్థాయిలో హౌసింగ్ ఎం.డి వి.సి గౌతమ్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పర్యటించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు, హౌసింగ్ ఎం.డీ గౌతమ్ లకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణ దశలో ఉన్న క్షేత్రస్థాయిలో పర్యటించి, ఇంటి నాణ్యత తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారు నందునూరి లత ఇంటి నిర్మాణం వద్ద కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులను నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్న ఎమ్మెల్యే నాగరాజు, హౌసింగ్ ఎం.డీ గౌతమ్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిలు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. మహిళ సంఘాల నుంచి సుమారు 2నుంచి 3 లక్షల వరకు రుణాలు అందుతున్నాయని, అలాగే నా నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఒక్కో ఇంటికి రూ. 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా,అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్, గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి





రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారన్నారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చుతో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే సత్వరమే స్పందించి త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి తిరంగయాత్రను విజయవంతం చేయండి

**బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్**



టేకుమట్ల ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో నేడు (మంగళవారం)రోజున 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరుగుతుందని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండలాధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా వచ్చినటువంటి స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, భారత స్వతంత్ర ఉద్యమానికి ఉన్న ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యే విధంగా వేడుకలు జరుపుకోవాలని కావున దేశంలో ఉన్న ప్రతి ఒక్క భారతీయుడు స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మరణించినటువంటి ఎందరో మహా మహా మేధావులు, మహాను భావులను ఆదర్శంగా తీసుకొని మనం మన దేశాన్ని, ఐకమత్యంగా అభివృద్ధి చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ తెలిపారు.



## దేశ భావాన్ని పెంపొందించు కోవాలి

**ఘనంగా తిరంగా ర్యాలీ**

చిట్యాల, ఆగస్ట్ 11 మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ దేశ భావాన్ని కలిగి ఉండి స్వాతంత్ర ఉద్యమ ప్రస్తావాన్ని పెంపొందించుకోవాలని బిజెపి అనుబంధ విభాగం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విద్యార్థులు, పౌరులతో జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేసిన తర్వాత వచిన స్వాతంత ఉద్యమ ఫలాలను అంది పుచ్చు కోవాలన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొని, సోదరా భావంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, మైదం శ్రీకాంత్, తీగల జగ్గయ్య, సుదగాని శ్రీనివాస్, గుండ సురేష్, మండల మొగిలి, గజనాల రవీందర్, చింతల రాజేందర్, మార్త అశోక్, కదం రాజు, తీగల వంశీ, నీలి సుధాకర్ రెడ్డి, సాద సదానందం, బుర్ర అభిజ్ఞ, బుర్ర వితేష్, గోల్కొండ అజయ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వారం లోగా పరిష్కారం చూపాలి

**జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**24 గం.లోగా శానిటేషన్ ఫిర్యాదులు పరిష్కారం చేయాలి**

**వివిధ విభాగాలకు సంబంధించి 91 దరఖాస్తుల స్వీకరణ**

వరంగల్ టౌన్, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఫిర్యాదులకు వారం లోగా పరిష్కారం చూపాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల





ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల ఉన్నతాధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వేగవంతం గా పరిష్కరిస్తూ పెండింగ్ లో ఉండకుండా చూడాలని తెలిపారు. 24 గంటల్లోగా శానిటేషన్ విభాగానికి అందిన ఫిర్యాదు లు పరిష్కారం కావాలని, గార్బేజ్ బిన్ లు లిఫ్ట్ చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వెంటనే అట్టి సమస్య పట్ల దృష్టి సారించాలని పేర్కొన్నారు. శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగానికి చెందిన ఈ వారం లో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగులో ఉండకుండా వచ్చేవారం లోగా పరిష్కరించబడాలని తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ లో పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉండడం వల్ల వర్షాకాలం నేపద్యం లో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అలాంటి ప్లాట్ లను శుభ్రం చేసుకునేలా యాజమాన్యాలకు సూచించాలని తెలిపారు. ఈనెల 21 వరకు నగరం లో వివిధ ప్రాంతాల్లో బోనాలు పండుగలు జరుగుతున్న నేపద్యంలో సంబంధిత ఆలయ ల వద్ద ఎలక్ట్రికల్ శానిటేషన్ ఏర్పాట్ల తో పాటు డస్ట్, పారిశుద్ధ్యం నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్, సిహెచ్ ఓ లు రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై శానిటరీ ఇన్‌స్పెక్టర్ లకు అవగాహన

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఐ సి సి సి కేంద్రం లో వెహికల్ ట్రాకింగ్ తీరు పరిశీలన**

**వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ**

వరంగల్ టౌన్, ఆగస్టు 11 ,మేజర్ న్యూస్ సూర్య: వెహికల్ ట్రాకింగ్ అప్లికేషన్(ఆప్) పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన అవసరమని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం ను కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి వాహనాల ట్రాకింగ్ తీరును అధికారులు సిబ్బం దిని అడిగి తెలుసుకొని సమర్ధవంతం చేపట్టుటకు పలు సూచనలు చేశా రు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్లకు వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని నగర పరిధిలో ఉన్న అన్ని శానిటేషన్ వాహనాలను ఐదు జోన్లుగా విభజించి ఆయా జోన్లకు సానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు ఒక ఆపరేటర్ ను కేటాయించాలన్నారు. సానిటేషన్ కు చెందిన వాహనాలు పనిచేస్తున్నాయా, లేదా, అట్టి వాహనాల కదలికలు గమనించాలని ఒక వేళ వాహనం లో కదలిక లేకపోతే ఎందుకు కదలడం లేదో అందుకు గల కారణాలను



విశ్లేషించాలని ఒకవేళ మరమత్తులు అవసరమా తదితర విషయాలు నమోదు చేసుకోవాలన్నారు. అన్ని శానిటేషన్ వాహనాల కండిషన్ నమోదు చేసుకొని మంగళవారం లోగా సమగ్ర సమాచారం తో కూడిన రిపోర్ట్ తనకు అందజేయాలని కమిషనర్ ఆదేశించారు.

### వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ...

హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇటీవల రెండు పడక గదుల ఇండ్లు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో గుడిసెలను తొలగింపజేసిన క్రమంలో అక్కడ సానిటేషన్ కు సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేయాలని కమిషనర్ సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ లు రవికుమార్, మాధవి లత ,డి ఈ లు కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్, ఏ ఈ లు సరిత, ఫణి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

చిట్యాల, ఆగస్టు 11 మేజర్ న్యూస్: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని ఒడితల వివేకానంద పబ్లిక్ స్కూల్, మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు వైద్యురాలు రాగల్ల మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత చేతులు కడగడం, పరి శుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్, హెచ్ఈఓ సంజీవరెడ్డి, ఎఎన్ఎం స్వరూప, సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 11 మేజర్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారుసోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమాల నిర్వహణ, సాంస్కృతిక ప్రదర్శనలు, భద్రతా ఏర్పాట్లు, వేదిక అలంకరణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసెట్స్ పంపిణీకి లబ్దిదారుల జాబితా తయారు చేయాలన్నారు. డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే ఈ కార్యక్రమాలకు షామియానా, కుర్చీలు, వైద్య కేంద్రం, అంబులెన్స్, మంచినీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్లు ఏర్పాటుకు డిఆర్డీఓ కు జాబితా ఇవ్వాలని సూచించారు.అన్ని కార్యక్రమాలు మినిట్ టు మినిట్ సజావుగా సక్రమంగా నిర్వహించేందుకు ఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి



భూపాలపల్లి,సూర్య ప్రతినిధి ఆగస్టు 11 మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్, గైర్హాజరైన అధికారుల జాబితాను పరిశీలించి, సంబంధిత అధికారికి వెంటనే మెమోలు జారీ చేయాలని ఏఓను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి,హౌసింగ్ పిడి గణపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి,





వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 120 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిఅనురాధ ,డిపిఓ కల్పన ,డిసివో నీరజ , కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెంట్స్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం కు పక్కాగా ఏర్పాట్లు



### వేడుకలు ఘనంగా జరగాలి

### 14 వ తేదీ మధ్యాహ్నం వరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### వివిధ శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ సూర్య: జ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో, ఏసి పి పండరి చేతన్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మా ట్లాడుతు జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ధర్మ కంచ మినీ స్టేడియం లో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలిస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్దం చేయాలన్నారు. వాతావరణ పరిస్థితి దృష్ట్యా వర్ష సూచనలు ఉంటే కలెక్టరెట్ లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జనగామ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్ల కు ఇంచార్జి గా వ్యవహరిస్తు ఇన్విటేషన్ కారడ్స్ అందరికి అందజేయాలన్నారు. వివిఐపి, విఐపి, స్వాతంత్ర సమర యోధులకు, జిల్లా అధికారులు, మీడియా,



విద్యార్థులు , ప్రజలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు ఉండేలని, ఇబ్బందులు తలేత్తకుండ చూడాలన్నారు. డయాస్ పైన ప్రోటోకాల్ ప్రకారం గా కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు.జెండా వందనం, గార్డ్ ఆఫ్ హనర్, పార్కింగ్ ఆరెంజ్మెంట్స్ తదితర ఏర్పాట్లు డీసీపీ కి అప్పగించారు. కలెక్టరెట్ లో జెండా వందనం, విద్యుత్ దీపాల అలంకరణ ఏవో, స్టేజ్ బ్యారికేడింగ్ ఆర్ అండ్ బి ఈ ఈ, డయాస్ ని అందంగా పూలతో అలంకరించాలని జిల్లా ఉద్యనవన శాఖ అధికారి ని,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సీపీఓ, డి పి ఆర్ ఓ అధికారులను ఆదేశించారు. మెడికల్ టీమ్, 108 వాహనం ను అందుబాటులో ఉంచాలని డి ఎం హెచ్ ఓ ని, గ్రౌండ్ క్లీనింగ్, అలాగే శానిటేషన్ చేపించాలని, తాగు నీటిని అందుబాటులో పెట్టాలని, విద్యుత్ అంతరాయము లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ డి ఈ కి సూచించారు. దేశభక్తి గీతాల పైన సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా చూడాలని తెలిపారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని స్టాల్ లో పెట్టె ఉత్పత్తులు తడిచి నష్ట పోకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సమావేశం లో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీ ఓ గోపి రాం, కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ దినోత్సవం

జేడీ మల్లంపల్లి, ఆగస్టు 11( మేజర్ న్యూస్ సూర్య )ఈరోజు ఎంపీపీఎస్ మంచినీళ్లపల్లి పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలకు వేయడం జరిగింది. పిల్లలలో వచ్చే పోషకాహార లోపానికి నులిపురుగులు ప్రధాన కారణమని దీనివల్ల విద్యార్థులలో రక్తహీనత,అజీర్తి ఇతరత్రా ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. కాబట్టి పిల్లలందరికీ నులిపురుగులు నివారణ మాత్రలు వేసి పిల్లలు ఆరోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దిలీప్ అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమాశంకర్, ఆశా వర్కర్ రజిత పాల్గొన్నారు.

## విద్యార్థులు శుభ్రత పాటించాలి

## డాక్టర్ నేహా ఫాతిమా



వర్ధన్నపేట ఆగస్టు 11. మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు శుభ్రత పాటించి ఆరోగ్యాలు కాపాడుకోవాలని వైద్యురాలు నేహ ఫాతిమా సూచించారు. సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు పల్లె దావాఖన వైద్యురాలు నేహా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత చేతులు కడగడం, పరిశుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్, రాజకుమారి, రహీం , శ్రీనివాస్, గాయాల సుమన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు

# త్రీ పేస్ కరెంట్ ఇవ్వాలని వినతి




**తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కలిసిన ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు**

**జై కిసాన్ ఎత్తి పోతల ప్రాజెక్ట్ ని బాగు చేయాలనీ వినతి**

**షెడ్యూల్ ప్రాంతం లో ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ చేయాలనీ కోరిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు**

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ని నియమించాలని వేడుకోలు**

వెంకటాపురంనూగూరు ఆగస్టు 11 సూర్యా మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్ల సాగు నీటి కష్టాలను తీర్చాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని పలు సమస్యల పైన హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనం లోని తన కార్యాలయం లో సోమవారం కలిశారు. మొక్కజొన్న సాగు చేసి బహుళ జాతి కంపెనీల చేతిలో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి నష్టపరిహారం ఇప్పించినందుకు కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు రైతుల తో పాటు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింహా మూర్తి నాగరాజు మాట్లాడుతూ విదేశీ విత్తనోత్పత్తి కంపెనీల చేతిలో మోస పోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించినందుకు గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కోదండ రెడ్డి కి తెలిపారు. నిజమైన రైతు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మే అని కొనియాడారు. వ్యవసాయ మంత్రి తుమ్మల, జిల్లా మినిస్టర్ సీతక్క మాకు న్యాయం జరిగేలా చేశారని రైతులు అన్నారు. ఉమ్మడి ఖమ్మం , ములుగు జిల్లాల్లో దశాబ్దాలు గా ఆదివాసీ రైతులు భూములను సాగు చేస్తూ ఉన్న వారికీ గత ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వలేదని కోదండ రెడ్డి ముందు వాపోయారు. పట్టాలు లేక పోవడం తో ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రైతు భీమా, వ్యవసాయ రుణాలు అందడం లేదన్నారు. బ్యాంక్ రుణాలు కూడా రాకపోవడం తో దళారుల దెగ్గర అధిక వడ్డీలకు తెచ్చుకొని అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు. అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన్ని కోరినారు. పాలెం వాగు కాలువకు విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాలనీ విద్యుత్తు శాఖా వారిని ఇరిగేషన్ శాఖా వారిని ఆదేశించించమి ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు కోదండ రెడ్డి ని కోరినారు. దీనివల్ల రాచపల్లి, నూగురు,ఒంటి మామిడి, చినగంగారం, జెల్లా కాలని, బర్లగూడెం, రామవరం, చిరుతపల్లి రైతులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలోని రైతులకు ఉపయోగబడే విధంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి జై కిసాన్ ఎత్తి పోతల పథకం ప్రారంభించారు అన్నారు. అది నేడు నిరపయోగంగా మారిందని అన్నారు. జై కిసాన్ ఎత్తి పోతల ప్రాజెక్ట్ ని బాగు చేయాలనీ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు . పోడు భూములకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వడం లేదని కూడా తెల్పినారు.

అన్ని సమస్యలను క్షుణ్ణంగా విన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సంబంధిత అధికారులతో చర వాణి ద్వారా మాట్లాడినారు. ములుగు ఏజెన్సీ ఆదివాసీ రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిణి చిత్త మిశ్రా,ములుగు ఆర్ డి ఓ వెంకటేష్ తో చరవాణి ద్వారా చర్చించగా . తక్షణమే ఎస్స్నమెంట్ సర్వే మొదలు పెట్టి పట్టాలు ఇస్తామని ఆర్ డి ఓ వెంకటేష్ తెలిపారు. కొందండ రెడ్డి కలిసిన వారిలో రాచపల్లి, చిరుతహాపల్లి, రామవరం, యోగితానగర్ గ్రామాలకు చెందిన రైతులు శ్యామల గోపి, రాంబాబు, కుర్సం రాము, ఇతర రైతులు ఉన్నారు..

# సిపిఐ ములుగుజిల్లా మహా సభలు

### జిల్లా కార్యదర్శిగా 3 వసారి తోట మల్లికార్జునరావు



వెంకటాపురంనూగూరు ఆగస్టు 11 సూర్య మెజర్ న్యూస్: సిపిఐ ములుగు జిల్లా. మహా సభలు ములుగు పట్టణంలో అట్టహాసంగా. వందలాదిమందితో భారీ ఊరే గింపు నిర్వహించడం జరిగినది ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్త గుడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరైన ఈ మహా సభలో నూతన జిల్లాకమిటిని 17 మందితో ఎన్నుకున్నారు జిల్లా కార్యదర్శి కార్యవర్గాన్ని 5 గురితో ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కార్యదర్శిగా 3 వసారి. తోట మల్లికార్జునరావు ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గా. నన్ను ఎన్నుకో బడిన నందున నాపై మరింత బాధ్యత పెరిగిందని అలుపె రుగని పోరాటం తో ముందుకు సాగుతానని ప్రజా సంఘాలు బలోపేతం చేస్తానని శక్తి వంచన లేకుండా పనిచేస్తానని జిల్లాలోని పలుసమస్యలపై ప్రభుత్వం పై పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలియ జేశారు ప్రధానంగా అంగన్వాడీ మిడ్డే మీల్స్ వర్కర్స్ సివిల్ సప్లై కార్మికులు సెకండ్ ఏఎన్ఎం లు ఆశా వర్కర్స్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రైతుల బ్యాంకు ఉద్యోగుల వ్యాపార వర్గాల సమస్యలపై ఉద్యోగులు నిరుద్యోగులకు భృతి విద్యార్థులు యువకులు ఉపాధ్యాయులు వివిధ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై పోరాటం కార్మికుల ఉపాధిహామీ పథకం ఉద్యోగులు కూలీ లకు 200ల రోజులు పని కల్పించి రోజుకు 600 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ తో పోరాట రూపకల్పన చేసి ముందుకు సాగుతామని ఈ సందర్భంగా మీడియాకు తెలియ జేసినారు ములుగు జిల్లాలో విపరీతంగా ఇసుక ర్యాపులు పెట్టటం వలన వెంకటాపురం వాజేడు మండలాల్లో రహదారులు పూర్తిగా పాడైన పట్టిచుకొనే నాధుడే కరువైనారు భద్రాచలం ఎమ్మెల్యేతెల్లం వెంకటరావు గాని ములుగు జిల్లా మంత్రి శీతక్కగారు ఉండికూడా పట్టించుకోకుండా పోతే మేము ఎవ్వరికి చెప్పాలి మంగపేట ఏటూరునాగారం మండలాల రోడ్లు బ్రహ్మణపల్లి నుండి ఏటూరునాగారం జాతీయ రహదారి నిర్మాణం ఇదే పరిస్థితి ఇంకా చాలా ప్రాంతాల్లో ఇదేపరిస్తితి ఉన్నది అధికారులు మాకేమిటిలే మాజీతాలు మా కొస్తున్నాయి ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే అభిప్రాయం తో పనిసేస్తున్నారు ఇదే పరిస్థితి నెలకొంటే జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని తెలియజేయడం జరిగింది

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

వెంకటాపురంనూగూరు ఆగస్టు 11 సూర్యా మేజర్ న్యూస్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 19 సంవత్సరాల వయస్సు లోపు వారికి ఆల్బెండజల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల లక్ష్మీ నగరం గ్రామం వెంకటాపురం మండలం డాక్టర్ కోరం క్రాంతి కుమార్ జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఐటీడీఏ ఏటూరు నాగారం సందర్శించి, కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ కోరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ.భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నులి పురుగులు ఎక్కువ శాతం ఉన్న





వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి అని తెలిపారు. 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరూ ఆల్బెండజల్ మాత్రను నమిలి మింగాలని కోరడమైనది. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత 108 మంది విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలను పంపిణీ చేశారు. వసతిగృహం సరుకులు నిలువచేసే గదిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జి. బాబురావు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, టి. సరిత బయోలాజికల్ సైన్స్ టీచర్, కుమారస్వామి వార్డెన్, ఆర్. మహేందర్ ఐటీడీఏ ప్రోగ్రామ్ మేనేజర్, యాకలక్ష్మి పి హెచ్ ఎన్ కోటిరెడ్డి, మ ఎం పి హెచ్ ఈవో, ఓం ప్రకాష్ ఐటీడీఏ హెల్త్ అసిస్టెంట్, ఏ. ఎన్. ఎంలు ఆదిలక్ష్మి, సూర్య కుమారి, తల్లాడి నాగలక్ష్మి, ఆశ కార్యకర్త జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం

## భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

గణపురం రూరల్ ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన కవి రచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ ను భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు. శ్రీ వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా అందులో వ్రాసిన





కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగిందికవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది ఈ కవి సమ్మేళనం పుస్తకావిష్కరణవైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా విశిష్ట కవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయిత అయినా సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారి పి ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య

తాడ్వాయి ఆగస్టు 11మేజర్ న్యూస్ సూర్య : మేడారంలోని సమ్మక్క సారలమ్మ పూజరుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జాగ్గరావు తనయుడు సమ్మక్క పూజారి సిద్దబోయిన అనీల్ – అనుష కుమారుడు అభిమన్యు రెండవ జన్మదిన వేడుకలకు హాజరై చిన్నరుడిని ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేష్ ,అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన బొజారావు,సమ్మక్క పూజార్లు సిద్ధబోయిన స్వామీ,కొక్కెర రమేష్,ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి,యువజన కాంగ్రెస్ ములుగు జిల్లా నాయకులు నేపాల్ రావు,యువజన కాంగ్రెస్ నాయకులు బొజ్జ అరుణ్,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్,గ్రామ కమిటీ సోషల్ మీడియా ఇన్చార్జి గజ్జల రాకేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 11 (మేజర్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు. జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




### పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఆలు బాక కేంద్రంగా రాస్తోరోక

### మండల వ్యాప్తంగా రోడ్లు నిర్మాణం చేయాలి

వెంకటాపురంనూగూరు ఆగస్టు 11 సూర్య మెజర్ న్యూస్: వెంకటాపురం మండలంలోవిద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆల్బాక కేంద్రంగా రాస్తరోక చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ సురవీడు, ఎదుర , అబ్బాయి గూడెం ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆల్బాక ప్రభుత్వ పాఠశాలలోకి చదువుకోవడానికి వస్తుంటారు కానీ పాఠశాల సమయంలో బస్సులు లేక రోజుకు 80 నుంచి 100 రూపాయల వరకు ఖర్చు వస్తుంది పేద విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చదువుకోలేక ఖర్చులు పెట్టి రాలేకపోతున్నారు పాఠశాల కళాశాలలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు దానితోపాటు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేయాలని గతి గత పది రోజుల నుంచి పోరాటాలు చేస్తున్న గాని రోడ్లు వేయాలని నిమ్మకు నేరెత్తినట్టు అధికారులు చూస్తున్నారు అదేవిధంగా కలిపాక పాఠశాలలో పాఠశాలలో ప్రారంభమైన కానించి ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేక అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసిన గాని పట్టి పట్టినట్టు చూస్తున్నారని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కాకపోతే సమస్యలు పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో పోరాటాలు దీక్షలు పెడతామని అన్నారు సమస్య పరిష్కారం కానీ ఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, కొరస వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 11, మేజర్ న్యూస్(సూర్య): జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకున్నప్పుడు గోళ్ళ ద్వారా సరిగా చేతులు కడుగకుండా భోజనం చేసినప్పుడు కడుపులోకి ఈ నట్టలు చేరిముఖ్యంగా చిన్నపిల్లలలో రక్తహీనత కు గురి అవుతారు ఇది ఒక్కొక్కసారి ప్రాణాంతకం కూడా మారుతుంది పెద్దలలో కూడా ఈ నట్టలు ఇబ్బంది గురిచేస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ నట్టల మందును వేసుకోవాలని ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు హాఫ్ టాబ్లెట్ 200 మిల్లి గ్రాముల టాబ్లెట్ కరిగించి తినిపించాలి అలాగే రెండు నుండి మూడు సంవత్సరముల పిల్లలకి 400 మిల్లి గ్రాముల టాబ్లెట్ను పౌడర్ చేసి కలిపి వాటర్ తో తాగించాలి అలాగే మూడు సంవత్సరముల నుండి 19 సంవత్సరంల వాళ్లకి ఒక టాబ్లెట్ అంటే 400 మిల్లి గ్రాములని నినమిలి మింగించాలి వాటర్ తాగించాలి అలాగే ఉపాధ్యాయులు పిల్లలకు వ్యక్తిగత శుభ్రత చేతి వేళ్లకు ఉన్న గోర్లను తీసుకోమని సూచించాలి అలాగే బలమైన





ఆహారం తీసుకోవాలని కోరాలి పిల్లలను రక్తహీనత నుండి కాపాడాలని కోరినారు.ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ మరియు మదర్స స్కూల్ ని కంకర బోర్డ్ స్కూల్ని అలాగే ఎంపీపీ ఎస్ బీసీ కాలనీ సందర్శించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీన దయావతి అశ్విని మరియు నర్సింగ్ ఆఫీసర్ కె జేష్మ అలాగే హెచ్ఎం రాజేశ్వర్ టీచర్ రజిత ఆశాలు కళావతి మమత రాధ విజయ మాధవి మహేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది

### రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దు

### బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అందించే బాధ్యత నాదన్న ఎమ్మెల్యే నాగరాజు గారు

హసన్పర్తి, ఆగస్టు 11, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా హసన్పర్తి మండల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2,55,56,65,66 డివిజన్ల, గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు సోమవారం హసన్పర్తి కేడిఆర్ ఫంక్షన్ హాల్లో కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం జరిగింది. తొలుత నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు రేషన్ కార్డ్ డీలర్లు, ఎమ్మెల్యే నాగరాజు గారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు.అనంతరం మట్టెడ సునీత ఎమ్మెల్యే నాగరాజు గారికి రాఖీ కట్టి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు.ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు.ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు.శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు,ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు.చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, ఆరెల్లి వెంకటస్వామి, వీసం సురేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# నులిపురుగులు నిర్మూలిద్దాం




### విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి

టేకుమట్ల ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తూ, విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని వెలిశాల పిహెచ్సి డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల వెలిశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ జ్యోతి . మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలో కళాశాలలో అంగన్వాడి కేంద్రాల్లో ఉచితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వడం జరిగింది.




ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లలకు నులిపురుగులు రాకుండా నివారించవచ్చు తప్పనిసరిగా పిల్లలు ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్ ని వేసుకోవాలని కోరడం జరిగింది . అదేవిధంగా చేతులు శుభ్రంగా కడుక్కొని నిలుపురుగులు రాకుండా నివారించవచ్చు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి,ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ విజయ ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎం సంగీత రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మొగిలి ,సమత, రామారావు ,నరేష్ ,ముత్యం, ఆశా కార్యకర్త కోమల, డీఈవో రమేష్ ,అంగన్వాడి టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



### మంత్రుల సమక్షంలో పామ్ ఆయిల్ రైతును సన్మానించిన ఆయిల్ ఫెడ్ చైర్మన్ నిజంగా రాఘవరెడ్డి

గోవిందరావుపేట, ఆగస్టు 11 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పామ్ ఆయిల్ రైతు బండమీది కుమారస్వామిని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మంత్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని ఇంచర్ల గ్రామ సమీపంలో సోమవారం పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమి పూజ ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ములుగు జిల్లాలో మొట్టమొదటిసారిగా చల్వాయి గ్రామంలో పండుగ వాతావరణం లో పామాయిల్ చెట్ల కోత కార్యక్రమాన్ని తాను ప్రారంభించారని సీతక్క సభ ముఖంగా తెలిపారు. దీంతో పామాయిల్ రైతు బండమీది కుమారస్వామిని తన అనుభవాలు పంచుకోవాలంటూ వేదికపైకి ఆహ్వానించారు. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన అనంతరం రైతు బండమీది కుమారస్వామిని మంత్రుల సమక్షంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఘనంగా సన్మానించారు.

# మహిళలరక్షణ షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం




## షీ టీం ఎస్ఐ సునంద

**నెల్లికుదురుఆగస్టు 11 మేజర్ న్యూస్ (సూర్య)**

విద్యార్థినీలు ఎటువంటిభయానికి గాని ఆపదకు గురైనధైర్యంగా ఫిర్యాదు చేయాలనిషీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రమేష్ బాబు,షీ టీం ఎస్ఐసునంద సంయుక్తంగా తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరంవారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాతొ జాగ్రత్త గా ఉండాలని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీంకిసమాచారంఅందించాలనిసూచించారు.షీ టీం మొబైల్ నెంబర్ 8712656935 కు ఫిర్యాదుచేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిసూచించారు.గ్రామాలలో ఎవరైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఎవరైనా విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్నకష్టాన్ని విద్యార్థులు గుర్తించియువత చెడు వ్యసనాలకు అలవాటుపడకూడదని, పోలీసులనుండి అన్నివిధాల సహాయ సహకారాలు ఉంటాయని పోలీస్ కళాబృందం వారిచే డ్రామా పాటల మరియు మ్యాజిక్ షో ల ద్వారా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామనిఅన్నారు. మీవిద్యా సంస్థపరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులుకనపడితతే తీసుకోవాల్సినజాగ్రత్తలగురించివిద్యార్థులకు వివరించారు. భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు.సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని , అపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు.సైబర్ నేరాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్1930 కిఫిర్యాదు చేయాలని అన్నారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అది ఏవిధంగా జరుగుతుంది. దాని నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలి అని ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజవివరించారు.భరోసాసేవలుఫోక్సోచట్టం గురించి భరోసా రేణుకవివరించారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపక బృందం,షీ టీం సిబ్బంది అరుణ రమేష్ ,సౌభాగ్య, ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి,పోలీస్ కానిస్టేబుల్ రాము, ఉమెన్ కానిస్టేబుల్స్ రమ, హైమ, పోలీస్ కళాజాత బృందం సతీష్ కుమార్, తిరుపతి, పృధ్విరాజ్ భరోసా స్టాఫ్ బేబీ తదితరులు పాల్గొన్నారు.



## పిట్టల ఉప్పలయ్య కుటుంబానికి సహాయం అందించిన కంది కృష్ణ చైతన్య రెడ్డి



**నర్సంపేట ఆగస్టు 11 మేజర్ (న్యూస్ )సూర్య**

చెన్నారావుపేట గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఆర్థికంగా ఎంతో వెనుకబడిన ఆయన కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశంతో తెరాస మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి సహాయహస్తం అందించారు. బాధిత కుటుంబానికి తాత్కాలిక ఉపశమనం కలిగించే విధంగా ఆయన 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, తెరాస మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, లక్క విజయ్, పిట్టల వీరాస్వామి, తెప్ప రమేష్, సాంబయ, మరెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలతో పాటు స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ మద్దతు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**గార్ల ఆగష్టు 11 మేజర్ న్యూస్( సూర్య )**



మండల పరిధిలో ని ముల్కనూర్ గ్రామపంచాయతీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లేనిన్ వాత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని సిబ్బంది సమయపాలన పాటించాలని ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. తహసిల్దార్ శారద ఎంపీడీవో మంగమ్మ ముల్కనూర్ వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం కేసముద్రం మండల కమిటీ ఎన్నిక..

**కేసముద్రం,ఆగస్టు 11**

: కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం కేసముద్రం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం మండల అధ్యక్షునిగా కొత్త జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పొదిల వెంకట్ రెడ్డి, కోశాధికారిగా మాదాసు వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులుగా సట్ల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎర్నం స్వరూప రాణి,ఎం. మోహన్ రావు,జాయింట్ సెక్రటరీగా బొబ్బిలి కొమురయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సీహెచ్ సదానందం, పబ్లిసిటీ సెక్రటరీగా కర్ర సోమిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య,కార్యదర్శి వి. సోమయ్య తెలిపారు.

## గౌడ యువజన సంఘం మండల అధ్యక్షునిగా బత్తిని వినోద్ కుమార్ గౌడ్.

**కురవి ఆగస్టు 11,మేజర్ న్యూస్(సూర్య ):**



మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా కాంపల్లి గ్రామానికి చెందిన బత్తిని వినోద్ కుమార్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ పరిశీలకులు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి కమలాకర్ గౌడ్, పెద్ది వెంకన్న గౌడ్ ,జిల్లా అధ్యక్షులు బండి దీపక్ గౌడ్,నలమాస సాయి గౌడ్, గండి వీరేందర్ గౌడ్, మండ విక్రమ్ గౌడ్, గండు కార్తీక్ గౌడ్, గుడె వీరన్న గౌడ్, పెద్ది అనిల్ లు సంయుక్తం గా వెల్లడించారు.సోమవారం సీరోల్ మండలం కాంపల్లి గ్రామంలో ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా దీపక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాల్లో గౌడ యువజన సంఘం నిర్మాణం లో భాగంగా లక్ష్యంతో ముందుకు వచ్చి మొదటగా మహబూబాబాద్ జిల్లాల్లో అన్ని గౌడ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా గునిగంటి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఊడుగుల యుగేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు చల్లమల రమేష్, బట్టు వెంకటేష్ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా మద్ది వీరన్న గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బత్తిని వినోద్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో గౌడసంఘం యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయాల పాలైన చిన్నారి

**పెద్దవంగర, ఆగస్టు 11, (సూర్య న్యూస్)**



వీధి కుక్కల దాడిలో చిన్నారి గాయాల పాలైన సంఘటన పెద్దవంగర మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మందపూరి సతీష్ కూతురు ఆరాధ్య ( 7) తన ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా వెంటపడి కాలు మరియు చేయికి గాయాలు చేశాయి..మండలంలో దాదాపు ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో కుక్కల దాడిలో గాయాల పాలైన సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. కుక్కల దాడులకు తట్టుకోలేక అధికారులకు బాధితులు పలుమార్లు మొరపెట్టుకున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. నిత్యం ప్రజలపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్న ప్రభుత్వ అధికారులు మాత్రం ఎందుకింత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారో అర్థం కావట్లేదని, ప్రభుత్వ అధికారులను ఆ వీధి కుక్కలు గాయపరిస్తే తెలిసేదని, బాధితులు ఆవేదనతో అన్నారు. గ్రామాలలో వికలాంగులు, వృద్ధులతో పాటు చిన్న పిల్లలపై కుక్కల బెడద ఎక్కువ ప్రభావం ఉన్నదని, ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ఈ యొక్క వీధి కుక్కల బెడదనుండి కాపాడాలని ప్రజలందరూ భయాందోళనలో ఉన్నారని ఇకముందు ఇలాంటి వీది కుక్కల దాడులకు మరెవరికి గాయాలు కాకుండా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఎంతైనా ఉందని అన్నారు.

# వినతిపత్రం అందజేత



**కురవి ఆగస్టు 11,మేజర్ న్యూస్(సూర్య ):** మహబూబాబాద్ నుంచి కురవి,తట్టుపల్లి, నేరడ మోడల్ స్కూల్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు సమయానుగుణంగా రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సోమవారం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్సు డిపో సూపరి డెంట్ శ్రీమన్నారాయణ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు జ్యోతిబసు, మధు సంయుక్తం గా మాట్లాడుతూ.. నేరడ మోడల్ స్కూల్ కు వెళ్లే బస్సు సమయానుగుణంగా రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డిపో మేనేజర్ స్పందించి నేరడ మోడల్ స్కూల్ కి వెళ్లే బస్సు ఒకటి కాకుండా రెండు బస్సులను సమయానుగుణంగా నడపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ సింహాద్రి, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భాషపాక పవన్,గుండ్ల రాకేష్,నాయకులు కార్తీక్, రమేష్, వర్షిత్, సిద్దు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

# కాపర్ వైర్ దొంగల అరెస్టు



**భీమదేవరపల్లి, ఆగస్టు 11(మేజర్ న్యూస్ సూర్య):** పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను అపహరించుకుపోయే ముగ్గురిని అరెస్టు చేసినట్లు కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి వివరాలను వెల్లడించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన బండి కుమారస్వామి, బండి సతీష్ అనే ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్, శంకరపట్నం, హుజురాబాద్ తదితర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో 27 ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను అపహరించి తద్వారా వచ్చిన సొమ్ముతో జల్సా లకు అలవాటు పడేవారు. ఈ క్రమంలో ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తన సిబ్బందితో సోమవారం భీమదేవరపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా మోటార్ సైకిల్ పై వెళు తుండగా పోలీసులు అడ్డుకున్నారు. వారి వద్ద కాపర్ వైర్, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టడానికి ఉపయోగించే వస్తువులు ఉండడాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించగా సులువుగా డబ్బు సంపాదించాలని వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్ ను దొంగలిస్తున్నారు. దొంగలించిన కాపర్ వైర్ ను ముల్కనూర్ గ్రామానికి చెందిన రుద్రాక్ష తిరుపతి కి అమ్మినట్లు నిందితుల విచారణలో తేలింది. వెంటనే రుద్రాక్ష తిరుపతిని సైతం అదుపులోకి తీసుకున్నారు. గతంలో నిందితులపై 2012 నుంచి 53 కేసులు నమోదైనట్లు ఏసిపి వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి రూ.2 లక్షల 50 వేల విలువగల 250 కేజీల కాపర్ వైర్, 1 మోటార్,1 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో సిఐ పులి రమేష్, ఎస్ఐ లు సాయిబాబు, ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నులిపురుగుల నిర్మూలనతోనే ఆరోగ్యం

**దేవరుప్పుల ఆగస్టు 11 మేజర్ న్యూస్ (సూర్య):**



నులిపురుగుల నివారణ మాత్రలను 19 ఏళ్ల లోపు వయసు కలిగిన వారందరికీ తప్పనిసరిగా వేయాలని దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ సూచించారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకవేళ ఎవరైనా గైర్హాజరయితే ఈ నెల 18న చేపట్టే మలి విడతలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టులో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తోందన్నారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడి సెంటర్లు, పాఠశాలల్లో కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్ సూపర్వైజర్ సంపూర్ణ దయామని రామకృష్ణ ఏఎన్ఎం వసంత అధ్యాపకులు అరుణాకర్ రవీందర్ శ్రీనివాస్ ఉదయ్ మహేష్ నరేష్ వెంకన్న భవాని రాధిక చైతన్య హారిక అనురాధ ఆశ వర్కర్లు అనిత లక్ష్మి అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పండ్లు పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ

**పాలకుర్తి ఆగస్ట్ 11 మేజర్ న్యూస్ (సూర్య)**



జనగామ తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు తన జన్మదిన సందర్భంగా జఫర్ గడ్ మండలం రేగాడి తండా గ్రామంలోని అనాథ పిల్లల కోసం గాదె ఇన్నయ్య స్థాపించిన మన ఇల్లు అనాథ ఆశ్రమంలో ఉన్న పిల్లలకి ఆర్థిక సహాయం అందించి పండ్లు పంపిణీ చేసి దాతృత్వం చాటుకుని మీకు ఎప్పుడైనా ఏ సమయంలోనైనా ఏ అవసరాలు ఉన్న నేనున్నా అని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలు ప్రత్యేక కృతజ్ఞతలు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట దొంతమళ్ళ గణేష్, లాకావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థీ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి



**దేవరుప్పుల ఆగస్టు 11 మేజర్ న్యూస్ (సూర్య):** జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం దేవరుప్పుల మండలంలోని చిన్నమాడూర్ పరిధిలో ఉన్నటువంటి అప్పిరెడ్డిపల్లి, బంజర, రాంబోజిగూడెం అంగన్వాడీ సెంటర్లు పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. చిన్నమాడూర్ పరిధిలోనీ అన్ని అంగన్వాడీ సెంటర్లు పాఠశాలల్లో 1-19 సంవత్సరాల పిల్లలు అందరికీ అల్బెండాజోల్ మాత్రలు అందజేస్తూ చేతి శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో నేల ద్వారా సంక్రమించే హెల్మింతిస్ లు ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య అనీ 1-19సంవత్సరాల వయస్సు గల దాదాపు 22 కోట్ల మంది భారతీయ పిల్లలు నులిపురుగుల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే పిల్లలలో నులిపురుగులు పోషకాలను తీసుకోవడంలో జోక్యం చేసుకుంటాయనీ రక్తహీనత, పోషకాహార లోపం మానసిక శారీరక అభివృద్ధిని దెబ్బతీస్తాయానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ పద్మశ్రీ ఆశావర్కర్లు స్వప్న అనిత శోభ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు ఆగస్టు 11, మేజర్ న్యూస్ (సూర్య):** సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా స్కూల్లో నేషనల్ డి వార్మింగ్ డే రోజు పురస్కరించుకొని ఆత్మకూరు ఆశా కార్యకర్తలు పెరుమాండ్ల అన్నపూర్ణ ,తణుగుల ప్రసన్న ,కోగిల రాధా, కోగిల అన్నపూర్ణ ,కొమ్ము కోమల సంయుక్తంగా పాల్గొని స్కూల్ పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మందులు పంపిణీ చేయుచూ వ్యక్తిగత శుభ్రత గురించి డెమో ఇచ్చుచూ ప్రాక్టికల్గా చూపించారు. దినచర్యలో భాగంగా వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యత గురించి తెలియజేశారు కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు



## కుటుంబాన్ని పరామర్శించిన నవీన్



**పాలకుర్తి ఆగస్ట్ 11 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలం దుబ్బాతండ(టీ) గ్రామంలో బి ఆర్ యస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గుగులోత్ రవి తండ్రి గుగులోత్ సత్తయ్య సోమవారం ఉదయం మరణించిన విషయం తెలుసుకొన్న పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆయన ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దుబ్బతండ(టీ) గ్రామ అధ్యక్షుడు గుగులోత్ వాసు నాయక్,టీ యస్ కే తండ తాజీ మాజీ సర్పంచ్ దారవత్ బాలు నాయక్,దర్ధపల్లి మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్,నాయకులు బానోత్ మహేందర్ నాయక్, లాకావత్ వెంకట్ నాయక్,తాడేం రవి మరియు ఆ గ్రామపార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ %�contains%సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నర్సంపేట ఆగస్టు 11 మేజర్ (న్యూస్) సూర్య**



నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుగ్గొండి మండలం రేకంపల్లె గ్రామము నుండి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 20 కుటుంబాలు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పారదర్శకమైన పాలనకు మద్దతు పలికారు చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 79 ఫీట్ల ఎత్తులో జాతీయ జెండా

**భీమదేవరపల్లి, ఆగస్టు 11(మేజర్ న్యూస్ సూర్య):**

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగర లో 79 ఫీట్ల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నట్లు కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. జాతీయ జెండా ఏర్పాటుకు సంబంధించిన పనులను సోమవారం ఏసీపీ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. వంగరలోని పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 79 ఫీట్ల ఎత్తులో 9 ఫీట్ల పొడవు, 12 ఫీట్ల వెడల్పులో జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఆగస్టు 15న వంగర గ్రామంలో 79 ఫీట్ల ఎత్తులో జాతీయ పతాకం రెపరెపలాడుతుందన్నారు. దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటుకోవడం కోసమే ఈ జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏసిపి వెంట సీఐ రమేష్, ఎస్ఐ లు సాయిబాబు, ప్రవీణ్ కుమార్, దివ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# అంకిత భావంతో పని చేయాలి..!

**-మహిళ కానిస్టేబుల్ గా ప్రశాంతి సేవలు భేష్..!**

**-స్టేషన్ రైటర్ గా ఉన్నతాధికారులు,ప్రజల మన్ననలు పొందడం సంతోషం**

**-కానిస్టేబుల్ దంపతులను సన్మానించిన ఎస్సై లింగారెడ్డి దంపతులు**



**పాలకుర్తి ఆగస్ట్ 11 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గత 5 సంవత్సరాలుగా మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గుండాగాని ప్రశాంతి సుబేదారి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంలో ప్రశాంతిని ఆమె భర్త అశోక్ గత ఐదు సంవత్సరాలుగా కొడకండ్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కాజీపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇరువురు భార్యాభర్తలకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లింగారెడ్డి మాట్లాడుతూ మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి మరియు ఆమె భర్త అశోక్ ఇద్దరు 2009 లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యారని ఇద్దరు వారి వారి పోలీస్ స్టేషన్లలో రైటర్ గా విధులు నిర్వహించి, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు మండల ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.

గత ఐదు సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసి బదిలీపై వెళుతున్న సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వెళ్లిన పోలీస్ స్టేషన్ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ప్రశాంతి మరియు అశోక్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు.

# నులి పురుగుల నిర్మూలన మందులు పంపిణీ

**నర్సంపేట ఆగస్టు 11 మేజర్ (న్యూస్ )సూర్య**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, పిల్లలకు గ్రామ వైద్య సిబ్బంది ఆల్బెండాజోల్ మందులు వేశారు.గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య అధికారిని ఏఎన్ఎం శ్వేత మాట్లాడుతూ: పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మందులు వేయడం ద్వారా రక్తహీనత తగ్గి, పోషణ మెరుగుపడుతుందని, మెరుగైన మానసిక, శారీరిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. నులి పురుగుల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే చేతి గోర్లను కత్రించుకోవాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని, తినే పదార్థాలపై మూత ఉండేలా చూడాలని, పండ్లు మరియు కూరగాయలు శుభ్రమైన నీటిలో కడగాలని, చేతులను భోజనం చేసే ముందు అలాగే మరుగుదొడ్డిని ఉపయోగించినప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని, పాదరక్షలు ధరించుకోవాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి, శిరీష, ఆశ వర్కర్లు రమాదేవి అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలలో యువతుల కొలహాలం

**నెల్లికుదురు ఆగస్టు,11మేజర్ న్యూస్ (సూర్య)**



బంజారాల ఆరాధ్యదైవాన్ని పూజిస్తూ ఘనంగా జరుపుకునే పండుగతీజ్ పండుగ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బానోతు రమేష్ అన్నారు.సోమవారం మండలంలోని నల్లగుట్ట తండా,భోజ్య తండాలలో ఘనంగా తీజ్ పండుగను నిర్వహించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ ప్రకృతిని దైవంగా భావిస్తూ గిరిజన సాంప్రదాయ సంస్కృతులకు ప్రతికైనా తీజ్ పండుగను నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. బుట్టలు అల్లి వాటిలో గోధుమలు నింపివాటిమొలకలతో తీజ్ పండుగను జరుపుతామనిఅన్నారు.ఈ పండుగకు బంజారాప్రతి ఇంటిలో ఆడబిడ్డలు బంధుగణంతో కళకళలాడుతూఉంటుందని, పాడి పంట పిల్లలు జంతువులుసమృద్ధిగా ఎదగాలనికోరుకుంటూ పండుగ జరుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోతు సురేష్,నరేష్,వెంకన్న,విజయ్, శ్రీను,దేవేందర్,పీనా,వెంకన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం




**భీమదేవరపల్లి, ఆగస్టు 11(మేజర్ న్యూస్ సూర్య):** నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎంఈఓ సునీత రాణి, డా. రుబీనా అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సునీత రాణి, డా. రుబీనా తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత, నులిపురుగులు సోకడం, వాటి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకహార లోపం, రక్తహీనత ఉంటుందని, ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇందులో డా. రెహమాన్, హెల్త్ సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు శ్యామల, స్వరూప, అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

## కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి ఆగస్ట్ 11మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాకలి ఐలమ్మ మార్కెట్ మాజీ డైరెక్టర్ కర్ర రవీందర్ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో శస్త్ర చికిత్స జరగగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం నిమ్స్ హాస్పటల్ కు వెళ్ళి రవీందర్ ఆరోగ్య పరిస్థితులను వైద్యులతో మాట్లాడి,పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు జిల్లా , మండల గ్రామ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు ఉన్నారు..

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ..

**కేసముద్రం,ఆగస్టు 11:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్ మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం సైతం అవసరం అన్నారు. విద్యార్థులు నులి పురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంచడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. నులి పురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్, సూపర్వైజర్ చారి, ఏఎన్ఎంలు జయమ్మ, మమత,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర, ఆగస్టు 11, (సూర్య న్యూస్)** ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుంటుక మురళి, ఈదురు లక్ష్మినరసమ్మ కుటుంబ సభ్యులను, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన రిపోర్టర్ కందుల శ్రీశైలంతో కుక్కల చిన్నమ్మ కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి పరామర్శించారు, అవుతాపురం గ్రామంలో ఇటీవల మరణించిన వేముల లక్ష్మయ్య వేముల ఝాన్సీ కుటుంబ సభ్యులను హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించారు..ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్,ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సైదులు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారామ్ నాయక్,మార్కెట్ డైరెక్టర్ లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, పూర్ణచందర్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆవుల మహేష్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉషా, వల్లపు లావణ్య, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర,సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, రవీందర్ రెడ్డి, ఎరుకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు భీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కురవి ఆగస్టు 11,మేజర్ న్యూస్ (సూర్య ):** రైతు భీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి. విజయచంద్ర అన్నారు. సోమవారం కురవి మండల కేంద్రము రైతు వేదికలో మరిపెడ సహాయ వ్యవసాయ సంచాలకులు వి విజయచంద్ర,మరిపెడ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి లతో కలిసి మండల వ్యవసాయ అధికారులతో రైతు భీమా పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ మండలంలో కొత్తగా ఈ వార్షిక సంవత్సరం జూన్ 5 వ తేది వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ పట్టాదారు పాసుపుస్తకం వారి ఆధార్ కార్డు వారు నామిని ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించి భీమా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. గతంలో పట్టా పాస్ పుస్తకాలు పొంది రైతు బీమా లో నమోదు చేయించుకోని రైతులందరూ ఆగస్టు 13 వ తేదీ వరకు రైతు బీమా అప్లికేషన్ ఫారం ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని రైతులకు సూచించారు.కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, రాజేశ్వరి ,రమ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలి..



**కేసముద్రం,ఆగస్టు 11:** రాష్ట్రంలోని వికలాంగులు,వృద్ధులు వితంతువులు,చేయూత ఫెన్షన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు, మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. సోమవారం కేసముద్రం మండలంలో మండల కమిటీ సమావేశం వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ..వికలాంగులకు, వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలు,చేనేత గీత కార్మికులకు పెండింగ్ పెన్షన్లు చెల్లించాలని, పెన్షన్లు పెంచుతానని ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంపు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న మరిపెడ ( బంగ్లా ) మండల కేంద్రంలో జరిగే డోర్నకల్ నియోజకవర్గం సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు లేదని, పింఛన్లు పెంచుతామని మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తాడోపేడో తేల్చుకోవడం కోసం సెప్టెంబర్ 3న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 19న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరిపెడ మండల కేంద్రంలో జరుగు నియోజకవర్గ సదస్సుకు విచ్చేస్తున్నారని, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు,మండల ఇంచార్జి రాంపల్లి వెంకన్న,జిల్లా నాయకులు తేజావత్ సుమన్, రామకోటి, సౌరపు సూరయ్య,వల్లందాస్ సుదర్శన్,చిలకలపల్లి యాకయ్య, యాకన్న , చింతల రాములు, మౌనిక, కుంచం కాంతమ్మ, మునిగ రత్నం, మంగమ్మ,బానోతు రూప్లీ, అంగోత్ లక్ష్మీ, రంగమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను

# విజయవంతం చేయాలి



**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**
**సీపీఐ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల**

**శాయంపేట, ఆగస్టు 11,మేజర్ న్యూస్ సూర్య :** సమ సమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 20 నుంచి 22 తేదీ వరకు నాలుగు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు.సోమవారం శాయంపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తప్ప మరెవరు న్యాయం చేయలేరని, భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పుట్టి 100 సంవత్సరాల చరిత్రలకలిగిన పార్టీ అని, పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదల సమస్యలు, ముఖ్యంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు భూములు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నడుపుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐ ని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని ఆయన అన్నారు. దేశంలో పాలకులు మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గడిచిన ఈ మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. తద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 240 సీట్లకు కట్టడి చేయడంలో విజయం సాధించామని చెప్పారు. అదే విధంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిసి బిల్లుకు బిజెపి పెద్ద అడ్డంకి అని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నదన్నారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న బీజేపీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు గుణపాఠం చెప్పాలన్నారు. బీసీ రిజర్వేషన్లకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీని నిలువరించే వామ పక్షాలను బలోపేతం చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 నుంచి 22 తేదీ వరకు నాలుగు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జరగబోతున్నాయని, రాష్ట్రంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, 19 నుండి 22వరకు జరిగే మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, మండల కార్యదర్శి బత్తిని సదానందం,మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్,నాయకులు ఎండీ అంకుషావలి,వల్లాల రమేష్, బండారి సాంబయ్య, ముంద్రాతి రమేష్, గొట్టుముక్కల రాజు,బోగి రమేష్,తీగలా కల్పనా,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలుతీర్చడానికి మరో ముందడుగు

**నెల్లికుదురుఆగస్టు11మేజర్ న్యూస్ (సూర్య)**



విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరించడానికివిద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారనిమహబూబాబాద్ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి అన్నారు.సోమవారంమండలంలోనిఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లోభాగంగా మునిగలవీడులోనూతనంగా నిర్మించిన సెక్షన్ ఆఫీస్ ని జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో నెల్లికుదురు ఆఫీస్ పక్కనే ఉండేదని, విద్యుత్ వినియోగదారులకు సమస్య లేకుండా ఇప్పుడుమునిగలవీడుసబ్ స్టేషన్ పక్కన నిర్మించడం జరిగిందని, విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.విద్యుత్ సమస్యలు ఏర్పడిన వెంటనేపరిష్కరించడానికి విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.స్టాఫ్ మెంబర్లకు విద్యుత్ భద్రత సూచనలతో పాటుగాఇండక్షన్ టెస్టర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజనల్ ఇంజనీర్ రవి,తొర్రూరు అడిషనల్ ఇంజనీర్ చలపతిరావు,అసిస్టెంట్ ఇంజనీర్ భార్గవి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాన్ని పరిశ్రమ రంగంగా గుర్తించాలి

**ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలి.**
**పంటలకు మద్దతు ధర ప్రకటించాలి.**
**నేదునూరి జ్యోతి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు.**

**హసన్ పర్తి, ఆగస్టు11, మేజర్ న్యూస్ (సూర్య).** దేశ వ్యవసాయ రంగాన్ని పరిశ్రమరంగంగా గుర్తించి వ్యవసాయము పశుపోషణ ఆహార అభివృద్ధి పంటలను ప్రోత్సహించడం ద్వారా ప్రజల్ని ఆకలి చావుల నుండి రక్షించడం రైతు కుటుంబాల్ని కాపాడుకోవడం నేటి ప్రభుత్వాల ఆవశ్యకత అని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తెలిపారు. హసన్ పర్తి మండలం జయగిరిలో సోమవారం మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ..దేశంలో భూ సంపద 80 కోట్ల ఎకరాలుగా ఉందని 50 కోట్ల ఎకరాల భూమి సాగుకు అనుకూలంగా ఉందని కానీ 35 కోట్ల ఎకరాలలో మాత్రమే సాగు కొనసాగుతుందని, ఇంకా 15 కోట్ల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చి భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేసినారు. రైతు వ్యతిరేక చట్టాల్ని తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని రైతు ఉద్యమం తీవ్రతరం చేయడంతో నల్ల చట్టాలు వెనక్కి తీసుకోక తప్ప లేదన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ కోనేరు రంగారావు కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేసి సాగు భూమిలో సాగుతున్న అసమానతలను భూ పంపిణీ చేసి తగ్గించాలన్నారు. రైతు పంటలకు కనీస మద్దతు ధర పెట్టుబడికి అయిన ఖర్చుకు 50 శాతం కలిపి ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ చెప్పిందని గుర్తు చేశారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు గిట్టుబాటు ధరల కొరకు కేంద్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో ధరల నియంత్రణానిధిని ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామికవేత్తలకు బ్యాంకు లోన్లు భూమి కరెంటు ఇస్తున్న మాదిరిగానే రైతాంగానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సబ్సిడీ విత్తనాలు ఉచిత కరెంటు ఆహార పంటలను ప్రోత్సహించడం ద్వారా అందరికీ ఆహారాన్ని అందించవచ్చన్నారు. అన్నం పెట్టి రైతన్న అర్ధాకలితో ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని దోపిడీ పాలకులపై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ..నష్ట నివారణకు రైతు పంటల బీమా పథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం అందించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలన్నారు జల్ జంగల్ జమీన్ కై ఆదివాసులు పోరాడుతున్నారని, వారికి పట్టా పాసుబుక్కులు ఇచ్చి ఆదుకోవాలని మనభూమి మన రాజ్యం ఆదివాసులకు అందాలన్నారు. తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ నాలుగవ మహాసభ వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 20,21,22 తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో జరుగు మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాంపల్లి లక్ష్మయ్య, కల్వచర్ల వెంకటేశ్వర్లు, గడ్డం చంద్రమౌళి, టి.రాజేందర్, వై.రాములు, ఈ రామచందర్, పోగుల ఐలయ్య, జన్ను మల్లేశం, బి. నవీన్, లక్ష్మీనారాయణ, యాట కాయల భరత్, మల్లేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పాలకవర్గం లేక పడకేసిన పాలన

## రోడ్లపై గడ్డి చెత్తాచెదారం తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## వర్షాకాలంలో వెలుగని విద్యుత్ దీపాలతో ఇంటి నుండి బయటికి రావాలంటే జంకుతున్న జనం



**నడి కూడ ఆగస్టు 11 మేజర్ న్యూస్ సూర్య**

గ్రామ స్వరాజ్యంగా పేరు పొందిన గ్రామాలలో సర్పంచ్ ఎంపీటీసీ వార్డ్ మెంబర్లు పాలకవర్గం సమావేశమై ప్రజలకు అవసరమైన తాగునీరు విద్యుత్ సానిటేషన్ పనులు ఏ వాడలో అవసరం ఉన్నాయో చర్చించి తీర్మానాలు చేసి సిబ్బందిని పనులు చేయాలని సలహాలు సూచనలు అందజేస్తారు. నడికుడ మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా రోడ్లపై చెత్త చెదారం పిచ్చి మొక్కలు ఏ



పుగా ఉండడం వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందిగా గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల అవసరాలకు సరిపోను సిబ్బంది గ్రామ సచివాలయంలో లేకపోవడం ఉన్నవాళ్లు కొందరు త్రాగునీటి సరఫరా చేసేందుకు వెళ్లడం మరికొందరు ఇతర పనులపై వెళ్లడంతో సానిటేషన్ పనులు చేయడం లేదని ప్రజలు . ఆరోపిస్తున్నారు. నడికుడ మండలంలో ఆదర్శ గ్రామంగా పిలువబడుతున్న గ్రామంలో ఇండ్ల సమీపంలో రోడ్లపై చెత్తాచెదారం గడ్డి రోడ్లపై వర్షపు నిర్ ఉండడం గమనార్హం. వివిధ గ్రామాలలో ఒకవైపు వర్షం పడుతుండగా వీధిలైట్లు విలువకపోవడంతో అంధకారం దాంతో ఇతర పనుల నిమిత్తం పిండి నుండి బయటికి వెళ్లినవారు ఇంటికి వచ్చేందుకు జంకె పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. శానిటేషన్ పనులు సక్రమంగా జరగకపోవడంతో ఈగలు దోమలు వాటి మూలంగా ప్రజలు అనారోగ్యం పాలై వేలాదిగా డబ్బులు ఖర్చు చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. జిల్లా మండల అధికారులు గ్రామాల్లో నిరంతరం శానిటేషన్ పనులు చేపట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి గ్రామాలలో అమలు కావడం లేదు అని ఆరోపణలు వినవస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల బాధ్యతలతో పాటు వివిధ అభివృద్ధి పనులు ఓటరు లిస్టు తయారీ స్థానిక సంస్థల ఎన్నికలకు అనుకూలంగా వార్డుల వారిగా సవరణలు చేసే పనుల్లో ఉండడంతోపాటు గ్రామాలలో సానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టడం లేదని సమాచారం.

# ప్రెసిడెన్షియల్స్ ఆర్డర్ ను రద్దు చేయాలి

**హనుమకొండ ,ఆగస్టు 11 ,**

1950 ఆగస్టు 10న జారీ చేసిన రాష్ట్రపతి (ఎస్ సి) ఆర్డర్ ను రద్దు చేయాలని క్యాథలిక్స్, ప్రొటెస్టంట్ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో డయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట్ చర్చ్ బిషప్ ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ మాట్లాడుతూభారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుండి క్రైస్తవ సంఘాలు, సంస్థలు మరియు సమాజాలు కుల, మత, పేద, ధనిక, మేధావి, నిరక్షరాస్యులనే భేదం లేకుండా అందరి మధ్య నిస్వార్థంగా వైద్య, విద్య, సామాజిక రంగాలలో ప్రభుత్వంతో సమానంగా అఖండ సేవలందిస్తున్నాయి. ఈనాటికీ బాధ్యతాయుతమైన క్రైస్తవ సమాజం నిస్వార్థ సేవలందిస్తూనే ఉంది అని అన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరం లు గడిచినా దళిత క్రైస్తవుల సామాజిక స్థితిగతులు మారలేదు. విద్య, ఆరోగ్య, ఆర్థిక, సాంఘికపరంగా అదే వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. మతం మార్పు వారి సాంఘిక స్థాయిని మార్చలేదని కాకా కలేల్కర్ కమిషన్ 1955,ఎలయపెరుమాల్ కమిషన్ 1969,మండల్ కమిషన్ 1980,మైనారిటీ కమిషన్ 1980, రంగనాథ్ మిశ్ర కమిషన్ 2007 కమిషన్లు ధృవీకరించాయని వారు స్పష్టంచేశారు.సామాజికంగా ఎన్నో సంవత్సరాలు అణచివేతకు, వివక్షకు గురియై అన్ని విధాలుగా వెనుకబడిపోయిన దళితులు ఏ మతం స్వీకరించినా, వారి స్థితిగతులు సామాజిక స్థాయి ఒకటే. కాని హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని హక్కులు మరియు భద్రత కల్పించబడ్డాయి. కేవలం క్రైస్తవ్యాన్ని స్వీకరించిన కారణాన అదే స్థితిలో ఉన్న దళిత క్రైస్తవులు రిజర్వేషన్లు తదితర హక్కులను కోల్పోయారు. వారు తమ మతాన్ని బట్టి వివక్షకు గురి అయ్యారు.సిక్కు మతం స్వీకరించిన దళితుల కొరకు 1956లోనూ, బౌద్ధ మతం స్వీకరించిన దళితుల కొరకు 1990లోనూ (ప్రెసిడెన్సియల్ (ఎస్ సి.) ఆర్డర్ 1950 సవరించబడింది. అందువల్ల హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతాలు స్వీకరించిన దళితులకున్న హక్కులు మరియు భద్రత దళిత క్రైస్తవుల క్రైస్తవులకు మరియు దళిత ముస్లింలకు అన్వయించుట కొరకు (ప్రెసిడెన్షియల్ (ఎస్ సి.)ఆర్డర్ 1950 సవరించాలని వారు అన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ను సవరించకపోవడం వల్ల దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు రిజర్వేషన్లను, స్కాలర్షిప్పులను మాత్రమే కాకుండా ఎస్.సి, ఎస్.టి. ఆక్ట్ వర్తించని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ర్యాలీ లోడయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట చర్చ్ బిషప్ ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ,వరంగల్ ఎస్సీ బీసీ కమిషన్ సభ్యులు బొక్కా దయాసాగర్, లాదెళ్ల జాన్సన్, కలపాల ప్రవీణ్, కొట్టే అశోక్, మాజీ కార్పొరేటర్ లు ఫ్రాంక్లిన్ సుధాకర్, బోద డిన్నా, పాస్టర్లు జోసెఫ్ ప్రభాకర్, అశోక్ పాల్, యు డేవిడ్, నల్లా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.




# అమరులను యాది చేసుకుందాం

**నర్సింహుల పేట ఆగస్టు 11 సూర్యా మేజర్ న్యూస్.**



అమరులను యాది చేసుకుందాం హక్కులకై పోరాడుదాం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు దొరికేని రామన్న గౌడ్. ఈనెల 2 తేదీ నుండి 18 వ తారీకు వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక గీతన్నల చైతన్య యాత్రలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో అమరుల యాదిలో యాత్రలో భాగంగా కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు గాడిపెల్లి రవి అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం కృషి మరువలేనిదని హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ జోహార్లు తెలుపుతూ ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, (టీ ఎఫ్ టీ) ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికే హక్కు, ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకున్నట్టు వివరించారు,కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్అప్, కోకో–కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.4 వేలకు,ఎక్స్ గ్రేషియా 10లక్షలకు పెంచాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని ,మండలంలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 16వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రం కొరివి గేట్ సెంటర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి గౌడ కులస్తుల ఇంటికొకరి చొప్పున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ చేసి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కల్లుగీత కార్మిక సంఘ నాయకులు, కార్మికులకు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలి

**నెల్లికుదురుఆగస్టు11మేజర్ న్యూస్ (సూర్య)**

మండలంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలనిమండల పార్టీ అధ్యక్షులు చందురాజుకుమార్ యాదవ్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు చందురాజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ తో పిఎం విశ్వకర్మ పీఎంఈజిపి ముద్రలోన్లు పెండింగ్లో ఉన్నవి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో సింగరపుకుమార్ తో గ్రామాలలో రోడ్ల పరిస్థితిసమస్యలపైనచర్యలు తీసుకోవాలని ఏవోతోయూరియాకొరత లేకుండాచేయాలని దృష్టి సారించాలని బిజెపిమండల పార్టీ తరఫునవినతి పత్రాలు అందజేశారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర పథకాలను పిఎం ఈజిపి,పీఎం విశ్వకర్మ, ముద్ర పెండింగ్, నూతన లోన్లు త్వరితగతిన సాంక్షన్ చేయాలని, నూతన రైతు బీమా నమోదు మరియు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తిచేయలని కావాల్సినంత యూరియా కేంద్రం కేటాయించినప్పటికీ కృత్తిమ కొరత సృష్టిస్తున్నారని, వెంటనే యూరియా మండలానికి తగినంత కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్నే ప్రభాకర్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులునల్లని పాపారావు, మండల బిజెపిప్రధానకార్యదర్శి బాదావత్ సురేష్ మండలఉపాధ్యక్షులుకుక్కల ఐలయ్య, మండలనాయకులుసుందర్, సుధాకర్, నవీన్,మహేష్,ప్రవీణ్,రమేష్,సందీప్,కృష్ణ,జవహర్లాల్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి

### బిజెపి మండల అధ్యక్షులు గణేష్ నాయక్

**డోర్నకల్ ఆగస్టు11: మేజర్ న్యూస్ (సూర్య)**



ఈ రోజు డోర్నకల్ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బానోతు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ) – తిరంగా యాత్ర మండలం స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.మండలస్థాయి కార్యక్రమంలో భాగంగా15 ఆగస్టు నాటికి ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగరవేయాలనీ ఈ బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తలు,బూత్ స్థాయి అధ్యక్షులు,సీనియర్ నాయకులు, సర్పంచ్, యంపిటిసి, జెడ్పిటిసి ఆశావహులు తీసుకోవాలని సూచించారు.గౌరవ ప్రధానమంత్రి మోడి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ, మొన్న జరిగిన పహల్గవ్ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ మీద మన ఆర్మీ సాధించిన విజయాన్ని గుర్తుకు చేసుకొని ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు గుగులోతు.దేవ్ సింగ్ ధారావత్.నరేష్ నాయక్ మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు మాజీ మండల అధ్యక్షులు నాగేష్ నాయకులు ఉపేందర్,అశోక్. జయరాజ్,వెంకన్న,పవన్ కళ్యాణ్. హనుమంతు, రవి, విజయ్. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 11.**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.సోమవారం వారు మాట్లాడుతు ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గడపగడపకు వివరించాలని అన్నారుతెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం..తల్లి,బిడ్డ క్షేమం.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 11.**

బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎన్.నవిత (25) అనే గర్భిణి 108 అంబులెన్స్ లో ప్రసవించింది. సోమవారం ఉదయం నవిత కు పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 బయ్యారం సిబ్బంది ఈఎంటీ చందా గర్భిణిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ చందా, పైలట్ నెహ్రూ ను 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్ అభినందించారు.

## 2 క్వింటాళ్ల బియ్యం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు...

**కేసముద్రం, ఆగస్టు 11:**



కేసముద్రం మున్సిపాలిటీ, కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరీ మణులు ఈ నెల 16న జరు పుకునే ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఉర్సు కమిటీ ముస్లిం పెద్దల కోరిక మేరకు సోమవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 2 క్వింటాళ్ల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్, ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు,పరువు హత్యలను నివారించాలి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 11.**




పిఓడబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి చర్చించి,భవిష్యత్ నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశ అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర అధ్యక్షులు అనసూయ,ప్రధాన కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ,పరువు హత్యలు పెరిగిపోయాయని, కర్ణాటకలోని ధర్మస్థలలో వందలాది మహిళలను హత్యలు చేసిఖననం చేసిన విషయాలలో సత్యాలను వెలికి తీసి దోషులను శిక్షించాల్సిందిగా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అడపాదడపా జరిగే చిన్నా చితకా విషయాలపై గొంతు చించుకొనే సోకాల్డ్ హిందూ భక్తులు ధర్మస్థల దుర్మార్గంపై నోరు మెదపటం లేదన్నారు.దేశ చరిత్రలోనే మునుపెన్నడూ జరగనంతటి ఘోరం ధర్మస్థల ఘటన ద్వారా బయటపడినా ప్రభుత్వాలు తగిన విధంగా స్పందించటంలేదని అన్నారు. ధర్మస్థల అత్యాచారాలు,హత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను బయటకు లాగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.మహిళల స్వయం నిర్ణయాధికార హక్కుపై వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ఈ విషయంలో మహిళలకు,కుటుంబాలకు అవగాహన కల్పించాలని కోరారు.బిజెపి ప్రభుత్వం హయాంలో వ్యవస్థీకృతమైన పితృస్వామిక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మహిళలను స్వేచ్ఛగా,స్వతంత్రంగా,ఆర్థిక స్వావలంబనతో జీవించే అవకాశాలను కల్పించాలని,భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కు,జీవించే హక్కులను పరిరక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ అధ్యక్షులు జి.ఝాన్సీ,పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు ఊకే పద్మ,తిరుపతమ్మ,ఆర్.సీత,అనురాధ,ఎండి కవిత,నర్సమ్మ,లక్ష్మమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.



## రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోండి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 10.**

భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన వారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.రైతు భీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే ఉందన్నారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి మాత్రమే అర్హులు. ఈ తేది నుండి 14-08-1966 నుండి 14-08-2007 వరకు మధ్యలో జన్మించిన వారు మాత్రమే రైతు భీమా కీ అర్హులు అన్నారు..దీనికి కావలసిన ధృవ పత్రాలు,అప్లికేషన్ ఫారం, రైతు పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, ప్రతి రైతు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించలన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 11, మేజర్ న్యూస్(సూర్య):**



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకున్నప్పుడు గోళ్ళ ద్వారా సరిగా చేతులు కడుగకుండా భోజనం చేసినప్పుడు కడుపులోకి ఈ నట్టలు చేరిముఖ్యంగా చిన్నపిల్లలలో రక్తహీనత కు గురి అవుతారు ఇది ఒక్కొక్కసారి ప్రాణాంతకం కూడా మారుతుంది పెద్దలలో కూడా ఈ నట్టలు ఇబ్బంది గురిచేస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ నట్టల మందును వేసుకోవాలని ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు హాఫ్ టాబ్లెట్ 200 మిల్లి గ్రాముల టాబ్లెట్ కరిగించి తినిపించాలి అలాగే రెండు నుండి మూడు సంవత్సరముల పిల్లలకి 400 మిల్లి గ్రాముల టాబ్లెట్లు పౌడర్ చేసి కలిపి వాటర్ తో తాగించాలి అలాగే మూడు సంవత్సరముల నుండి 19 సంవత్సరంల వాళ్లకి ఒక టాబ్లెట్ అంటే 400 మిల్లి గ్రాములని నిసమిలి మింగించాలి వాటర్ తాగించాలి అలాగే ఉపాధ్యాయులు పిల్లలకు వ్యక్తిగత శుభ్రత చేతి వేళ్లకు ఉన్న గోర్లను తీసుకోమని సూచించాలి అలాగే బలమైన ఆహారం తీసుకోవాలని కోరాలి పిల్లలను రక్తహీనత నుండి కాపాడాలని కోరినారు.ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ మరియు మదర్స్ స్కూల్ ని కంకర బోర్డ్ స్కూల్ని అలాగే ఎంపీపీ ఎస్ బీసీ కాలనీ సందర్శించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీన దయావతి అశ్విని మరియు నర్సింగ్ ఆఫీసర్ కె జేష్మ అలాగే హెచ్ఎం రాజేశ్వర్ టీచర్ రజిత ఆశాలు కళావతి మమత రాధ విజయ మాధవి మహేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నేషనల్ డీ-వార్మింగ్ డే

**ఆత్మకూరు ఆగస్టు 11, మేజర్ న్యూస్ (సూర్య):**



ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు లో మహాత్మా జ్యోతిబా పూలే బాలికల( పెద్దాపూర్) పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమమైన నేషనల్ డీ-వార్మింగ్ డేను సోమవారం (ఆగస్టు 11, 2025)ను వెళ్ళువలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ పి హెచ్ సి వైద్య బృందం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనే సూచనలు, జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు.వైద్యులు ముఖ్యంగా పిల్లలు ఆటల తర్వాత, భోజనం తినక ముందు, భోజనం తిన్న తర్వాత తప్పనిసరిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ అలవాటు ద్వారా నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి దామెర అనిత, హెచ్ ఎస్ అస్మా, ఏ టి పి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.